INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(7), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


Cover Page

# నవలల్లో ఆవిష్కృతమయ్యే మాలతీ చందూర్ చైతన్య దృష్టి

**డా. డి. యువశ్రీ**
సహాయాచార్యులు
తెలుగు అధ్యయన శాఖ
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయము
తిరుపతి
చరవాణి: 9885940011

ఈనాడు నవల వ్యక్తులను, వ్యవస్థలను వివిధ దృక్కోణాల నుంచి పరిశీలిస్తూంది. తాను దర్శించిన అంశాలను విభిన్నరీతుల్లో ఆవిష్కరిస్తూంది. సాహిత్యాభిమానులకు వినోదంతోపాటు విజ్ఞానాన్ని అందిస్తూంది. ఆలోచింపజేస్తూంది. సంచలనం రేపుతూంది. సామాజిక పరివర్తనకు బలమైన ఆయుధంగా ఉపయోగపడుతూంది. ఇలా సాహిత్య క్షేత్రంలో దేదీప్యమానంగా వెలుగొందుతున్న సాహిత్య ప్రక్రియే నవల.

ఏ దేశంలోనైనా, ఏకాలంలోనైనా సాహిత్యం సామాజిక వాతావరణం ఆధారంగానే సృష్టించబడుతుంది. సామాజిక వాతావరణ చిత్రణ రచయిత అవగాహన స్థాయిపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి సాహిత్య స్వరూప స్వభావాలు రచయిత దృక్పథంపై, సామాజిక నేపథ్యంపై ఆధారపడి ఉంటాయి. తెలుగు నవల ఆవిర్భవించిన తొలిరోజుల నాటికి బ్రిటీష్ పరిపాలన భారతదేశంలో వేళ్ళూనింది. వారి వలసవాద ప్రయోజనాలకై పరిపాలనలో ప్రవేశపెట్టిన సంస్కరణల ఫలితంగా భారతీయుల ఆలోచనల్లో మార్పు వచ్చింది. ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల భారతీయులకు పరిశీలన, పరిశోధన, విశ్లేషణ, వివేచన, హేతుబద్ధమైన ఆలోచన మొదలైన సద్గుణాలు అలవడ్డాయి. మతం పేరిట, సంప్రదాయం పేరిట జరుగుతున్న దురాచారాలను నిర్మూలించటానికి ఉద్యమాలు ప్రారంభించబడ్డాయి. బ్రహ్మసమాజం, ఆర్యసమాజం ఈ కోవలోనివే. సతీసహగమనం నిషేధించబడింది. విగ్రహారాధన, కర్మకాండ నిరశింపబడింది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాలకు అనుకూలంగా ముమ్మర ప్రచారం జరిగింది. పట్టణాల్లో ఈవిధమైన కొత్తగాలి వీస్తుంటే గ్రామసీమలు, మంత్ర తంత్రాలు, అంజనం భూతవైద్యాది మూఢవిశ్వాసాలకు, కులతత్త్వాలకు పట్టుకొమ్మలైయ్యాయి. ఈ విధమైన సామాజిక నేపథ్యంలో తెలుగు నవల ఆవిర్భవించింది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(7), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

**నవలా యుగాన్ని మనం పరిశీలించినట్లయితే**

- ప్రారంభయుగం: క్రీ.శ. 1872 నుండి 1900 వరకు
- అనువాదయుగం: క్రీ.శ. 1900 నుండి 1920 వరకు
- వికాసయుగం: క్రీ.శ. 1920 నుండి 1940 వరకు
- మనోవైజ్ఞానిక యుగం: క్రీ.శ. 1940 నుండి 1960 వరకు
- మహిళాయుగం: క్రీ.శ. 1960 నుండి 1976 వరకు
- ఆధునికయుగం: క్రీ.శ. 1976 నుండి నేటి వరకు అని చెప్పవచ్చు.

మహిళాయుగాన్ని మనం గమనించినట్లయితే స్వాతంత్ర్యానంతరం విద్యావకాశాలు ఎక్కువయ్యాయి. పురుషులతో పాటు స్త్రీలు కూడా విద్యావంతులయ్యారు. మధ్యతరగతి స్త్రీలలో అక్షరాస్యుల సంఖ్య పెరగడంతో సాహిత్య పాఠకుల సంఖ్య కూడా పెరిగింది. కాబట్టి నవలల అవసరాలు పెరిగాయి. పత్రికలు ఎక్కువగా స్థాపించడం, అవి మధ్యతరగతి యువతుల అవసరాలను, అభిలాషలను గ్రహించి నవలలను సీరియల్స్‌గా ప్రకటించటం ఎక్కువ చేశాయి. విద్యావంతులైన స్త్రీలు రచనా వ్యాసంగం చేపట్టారు. తమకు పరిచయమున్న కుటుంబ సమస్యలు, అనురాగాలు, అపార్థాదులగు సున్నిత అంశాలు, ఉద్యోగినులైన స్త్రీల సాధక బాధకాలు ఇతివృత్తంగా స్వీకరించి రచనలు చేశారు. ఈ రకమైన నవలలను అక్షరాస్యులైన మధ్యతరగతి యువతులు, గృహిణులు, కాలక్షేపం కోసం బాగా ఆదరించటం మూలంగా ప్రచురణ సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి పుంఖాను పుంఖాలుగా నవలలను ప్రచురించటం మొదలు పెట్టాయి.

రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవి గారు సమత, మరీచిక, మట్టిమనిషి, రాబందులు–రామచిలుకలు మొదలైన నవలల్లో రాజకీయాల్లోని కుళ్ళును చిత్రించారు. రంగనాయకమ్మ గారు స్త్రీ పక్షపాతిగా స్త్రీ జాతి విముక్తి కోసం తిరుగుబాటు ధోరణుల్లో రచనలు చేశారు. వీరు రాసిన బలిపీఠం, స్వీట్ హోమ్, పేకమేడలు, కృష్ణవేణి మొదలైనవి జనాదరణ పొందిన నవలలు. డా.సి.ఆనందరామం గారి జాగృతి నవల గ్రామీణ జీవితానికి అద్దం పట్టింది. చలం ప్రతిపాదించిన స్వేచ్ఛా ప్రణయ సిద్ధాంతాన్ని పోషించిన రచయిత్రి శ్రీమతి తెన్నేటి హేమలత గారు 'లత'గా సాహిత్యాభిమానులకు సుపరిచితం. వీరి 'మోహనవంశి' జనాదరణ పొందిన నవల.

ఇల్లిందుల సరస్వతీ దేవి గారు, రామలక్ష్మి గారు, మాదిరెడ్డి సులోచన గారు, కోడూరి కౌసల్యాదేవిగారు, మాలతీ చందూర్ గారు మొదలైన రచయిత్రులు మధ్యతరగతి కుటుంబ సమస్యలను చిత్రిస్తూ సామాన్య పాఠకుల మన్ననలను పొందారు.

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి మాలతీచందూర్ గారు పదిహేడు సంవత్సరాల ఆధునిక యువతి. మంచి పాఠకురాలు. పుస్తక పఠనం ఆమెకు ఒక వ్యసనం. ఆ వ్యసనం ఎంతగా ఆమెకు ఒంట బట్టిందంటే మొత్తం తెలుగువారందరికీ ఆ వ్యసనాన్ని అంటించాలనుకొన్నారు.

మాలతీచందూర్ గారి దృష్టి విశాలమైంది. అనేక జీవితానుభవాలను చూసి, విని, వాటిలో తాను భాగమయ్యారు. అనేక జీవన సమస్యల గురించి బాధ్యతతో ఆలోచించాల్సిన అవసరం, ఆలోచించే అవకాశం ఆమెకు లభించాయి. నవలా రచయిత్రిగా నిలదొక్కుకోవడానికి అవి బాగా ఉపకరించాయి. ఇంత సుసంపన్నమైన సారవంతమైన రచనా నేపథ్యం ఆమెకుండటం వల్ల ఆమె రచనలు వాస్తవ జీవిత ప్రతిఫలనాలై పాఠకులను తమవెంట లాక్కెళ్ళి కట్టిపడేసుకొంటాయి.

మాలతీచందూర్ గారు రాసిన నవలలన్నింటిలో వాస్తవ జీవితం కనిపిస్తుంది. ఆధునిక దృష్టి, పాత సంప్రదాయాల నిరసన కొట్టొచ్చినట్టు గోచరిస్తాయి. కొత్తదారులలో నడిచే వారి జీవితాలలో వచ్చే సమస్యల పట్ల సానుభూతి, స్త్రీల సమస్యలను ఆధునిక దృష్టితో పరిశీలించటం ఆమె రచనల్లో ప్రధానంగా కనిపిస్తాయి. కుటుంబ సంబంధాల్లో దోపిడీని, ఇరుకుతనాన్ని ప్రశ్నించటం బోధపడుతుంది. వివిధ జీవన సందర్భాల్లో చిక్కుకున్న పాత్రల మానసిక విశ్లేషణ కూడా ఆమె నవలల్లో చోటుచేసుకొంది. ఇలా ఎన్నో అంశాలు మనం పెద్దగా కష్టపడకుండానే కనిపిస్తాయి. ఇంకొంచెం లోతుకు వెళ్ళి చూస్తే ఆమె నవలలన్నిటినీ ఆవరించి ఒక పునాదిగా ఉండిన సామాన్యమైన అంశం ఒకటుంది. అది స్త్రీలపై సమాజంలో రకరకాల రూపాలలో జరిగే హింస. రెండు మూడు నవలలు దీనికి మినహాయింపు కావచ్చుగానీ తక్కిన నవలలన్నిటిలో అతి విషాదకరమూ, అనంతమూ అయిన స్త్రీ హింసను దాని వాస్తవరూపంలో మనకు చూపించారు మాలతీ చందూర్ గారు.

మాలతీ చందూర్ గారు 30కి పైగా నవలలు రాశారు. ఈ వ్యాసానికి తీసుకొన్న నవలలు 1.చంపకం-చెదపురుగులు 2.లావణ్య 3.ఏది గమ్యం?-ఏది మార్గం? 4.క్షణికం 5. జయ-లక్ష్మి & కృష్ణవేణి 6. వైశాఖి 7. శతాబ్ది సూరీడు 8. శిశిరవసంతం 9. రాగం-అనురాగం 10. సద్యోగం

**1. చంపకం-చెదపురుగులు**

ఈ నవల మాలతీచందూర్ గారి మొట్ట మొదటి నవల. రత్నమ్మ, పున్నయ్యలకు నలుగురు సంతానం. అందులో రెండవ సంతానం 'చంపకం'. తండ్రి చనిపోయిన తర్వాత వాళ్ళంతా మద్రాసు వచ్చి స్థిరపడుతారు. రత్నమ్మకు ఒక్క కొడుకు ఉన్నాడు. అతని పేరు సత్యం. అతడంటే ప్రాణం పెడుతుంది. కూతుళ్ళను అలక్ష్యం చేస్తుంది. చిన్న వయసులోనే 'చంపకానికి' నాటకాల్లో నటించమని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(7), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

వచ్చిన అవకాశాన్ని ఆమెకు చెప్పకుండా దాస్తారు ఆమె తల్లి, అన్న.

చదువుకొనే వయసులోనే కుటుంబ పోషణ భారమై ఉద్యోగంలో చేరుతుంది 'చంపకం'. వయసుతో పాటే బాధ్యతలు కూడా అంతకంతకు పెరుగుతాయి. 'సత్యం' బాధ్యతల్ని విస్మరించడమే గాక అప్పుడప్పుడూ చంపకాన్ని డబ్బు సాయం చెయ్యమంటుంటాడు.

తనని ఇష్టపడ్డ రాజారావుతో పెళ్ళికి అంగీకరిస్తుంది 'చంపకం'. అయితే సత్యాన్ని చేసుకోబోతున్న కమల ఇతనికన్నా ముందు రాజారావుని పెళ్ళి చేసుకోవాలనుకుందని, అతను అంగీకరించలేదని అటు చంపకానికి కానీ, ఇటు సత్యానికి గానీ తెలియదు. 'చంపకానికి' రాజారావుతో పెళ్ళి వారం రోజుల్లో ఉందనగా కమల అసూయతో స్నోలో (లావండర్ సీసాలో) యాసిడ్ కలుపుతుంది. ఆ సంగతి తెలియక దాన్ని పూసుకొంటుంది 'చంపకం'. ముఖం కాలిపోతుంది. అందాన్ని ప్రేమించే 'చంపకం' తన కాలిన ముఖాన్ని చూపించలేక రాజారావుతో పెళ్ళి వద్దంటుంది. జీవితం పట్ల అనాసక్తితో రాజారావు మిలటరీలో చేరిపోతాడు.

కుటుంబ సభ్యులంతా బాగా స్థిరపడతారు. చంపకం ఒంటరిగా జీవిస్తుంటుంది. ధనవంతుడైన హీరాలాల్ ద్వారా కొంత ఆస్తి ఆమెకు చెందుతుంది. ఆ హీరాలాలే తనకి చిన్నప్పుడు నాటకాల్లో నటించే అవకాశమిచ్చాడని తల్లి ద్వారా ఆమె తెలుసుకొంటుంది.

కేవలం డబ్బు కోసమే తప్ప, ఆత్మీయంగా పలకరించే వారు కరువవుతారు చంపకానికి. కొద్ది రోజుల తర్వాత తాను ప్రేమించిన, తనని ప్రేమించిన రాజారావు యుద్ధంలో మరణించాడని తెలుస్తుంది చంపకానికి. తానెవరికీ అక్కర్లేదని, ఎందుకు జీవించాలని అనుకొంటూ జీవితం మీద విరక్తి చెంది ఆత్మహత్య చేసుకొంటుంది 'చంపకం'. అందం, ఆకర్షణ గల చంపకం వివిధ రకాల సమస్యల చెదపురుగులతో పీల్చివేయబడి రాలిపోతుంది.

మనుషుల్లోని స్వార్థం నిండు జీవితాల్ని ఎలా బలి తీసుకొంటుందో చెప్తుంది ఈ నవల. ప్రతివారూ తమ చుట్టూ వున్న వాతావరణాన్ని గమనించాలి. స్వార్థపరుల కుట్రలను ముఖ్యంగా స్త్రీలు ఎప్పటికప్పుడు గ్రహిస్తూ తప్పించుకోవాలి. అప్పుడే స్త్రీలు చైతన్యవంతులుగా తయారవుతారు.

**2. లావణ్య**

ధనవంతుడైన సుందరరామయ్య, శ్యామలమ్మల ఒక్కగానొక్క కూతురు లావణ్య. తండ్రి గారాబంతో పాటు అందం, ఐశ్వర్యం ఉన్న లావణ్య తనను అలక్ష్యం చేసిన వారిని క్షమించని మనస్తత్వం ఆమెది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(7), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


బి.ఏ పరీక్షలు రాసిన లావణ్య ఎప్పటిలా తల్లిదండ్రులతో కలిసి కొడైకెనాల్ వెళ్తుంది. తండ్రికి పి.ఏ అయిన రాఘవేంద్రరావును ఆటపట్టించాలనుకొంటుంది. అర్ధరాత్రి ఒంటరిగా అతని గదికి వెళ్తుంది. రాఘవేంద్రరావు వెళ్ళమన్నా వినదు. ఈలోగా లావణ్యను రాఘవేంద్రరావు గదిలో చూసిన ఆమె తల్లి శ్యామలమ్మ అతన్ని నిందిస్తుంది. దాంతో అతను ఉద్యోగం మానేసి వెళ్ళిపోతాడు. అప్పటి నుంచి బాధతో రగిలిపోతుంది లావణ్య.

కొడైకెనాల్ నుంచి మద్రాసు తిరిగివచ్చాక లావణ్య ఎం.ఏ లో చేరుతుంది. అనుకోకుండా ఆమెకు ఒక షాపులో సేల్స్‌మెన్‌గా పనిచేస్తూ కనిపిస్తాడు రాఘవేంద్రరావు. అతికష్టం మీద అతని ఇంటి చిరునామా సంపాదించి అక్కడికి వెళ్ళిన లావణ్యకు జ్వరంతో బాధపడుతున్న రాఘవేంద్రరావు కనిపిస్తాడు. వెంటనే తన ఫ్యామిలీ డాక్టర్‌ని పిలిపించి వైద్యం చేయిస్తుంది. రాఘవేంద్రరావు అక్కకు, ఆమె పిల్లలకు చేరువవుతుంది లావణ్య.

క్రమంగా లావణ్యకు అతనిపై ఉన్న జాలి కాస్తా ప్రేమగా మారుతుంది. కానీ రాఘవేంద్రరావు తన అంతస్తు గుర్తించి ఆమెను దూరంగా ఉంచుతాడు. పైగా లావణ్య వయసే ఉన్న తన అక్క కూతురు సుశీలతో చనవుగా ఉంటాడు. అది చూసి భరించలేక లావణ్య తమ అంకుల్ ఫ్యామిలీ డాక్టర్ అయిన మూర్తిని మధ్యవర్తిగా రాఘవేంద్రరావుతో మాట్లాడమని పంపిస్తుంది. అతని ద్వారా రాఘవేంద్రరావు తనని ప్రేమించడం లేదని తెలిసి బాధపడుతుంది.

తల్లి కోరికపై తనను పెళ్ళి చేసుకోవాలని వచ్చిన ప్రకాశరావు సలహాపై పైచదువుల కోసం లావణ్య అందర్నీ వదిలి విదేశాలకు వెళ్తుంది.

అనాలోచిత ప్రవర్తన ఎలాంటి అనర్థాలకు దారితీస్తుందో ఈ నవల తెలియజేస్తుంది. ప్రతిదాన్నీ ఆలోచించే దిగాలనే అంశాన్ని బోధపరుస్తుంది.

**3. ఏది గమ్యం? – ఏది మార్గం?**

ఆంధ్ర శ్రోత్రియ కుటుంబీకుడైన విశ్వనాథం, సిరియన్ క్రిస్టియన్ అయిన మేరీ పరస్పరం ప్రేమించుకొంటారు. తమ ప్రేమను అంగీకరించని పెద్దలను ఎదిరించి స్నేహితుల సాయంతో పెళ్ళిచేసుకొని అంగీకరించని పెద్దలను ఎదిరించి స్నేహితుల సాయంతో పెళ్ళి చేసుకొని మద్రాసులో కాపురం పెడతారు. విశ్వనాథం, మేరీలిద్దరూ డాక్టర్లే. మేరీ ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌లో పనిచేస్తుంటుంది. విశ్వనాథం స్వంతంగా ప్రాక్టీసు పెడతాడు.

మూడేళ్ళ తర్వాత అనుకోకుండా విశ్వనాథం చిన్ననాటి స్నేహితుడు సుబ్బరాజు కనిపిస్తాడు. అతని సలహాపై తన వారికి దగ్గరవ్వాలన్న ప్రయత్నంలో స్వంత ఊరికి మకాం మారుస్తాడు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(7), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

విశ్వనాథం. భార్యా భర్తలిద్దరూ కలిసి ఆ ఊర్లోనే తమ ప్రాక్టీసు ప్రారంభిస్తారు. త్వరలోనే మేరీ మంచిపేరు సంపాదిస్తుంది. రాబడి కూడా ఎక్కువే. తెలిసిన ఊరు కావడం వల్ల మొహమాటంతో విశ్వనాథం అందరికీ ఉచితంగా వైద్యం చేస్తుంటాడు.

విశ్వనాథం తన బంధువర్గానికి దగ్గరవుతాడు. తనని ఆదరించిన కుటుంబసభ్యులు మేరీని, పిల్లలను దూరంగా ఉంచినా మారు మాట్లాడడతను. పైగా ఆమె సంపాదనంతా స్వజనానికి ధారాదత్తం చేస్తుంటాడు.

మేరీ ముగ్గురు పిల్లల తల్లి అయ్యేసరికి విశ్వనాథం డాక్టర్ వృత్తి వదిలి సుబ్బరాజు సాయంతో రాజకీయాలలోకి ప్రవేశిస్తాడు. భర్త కుటుంబ బాధ్యతల్ని విస్మరించడం, పిల్లలు క్రమశిక్షణతో పెరగడం లేదని గ్రహించిన మేరీ ఆ ఊరు నుంచి వెళ్ళిపోదామని భర్తను అడుగుతుంది. అతను అంగీకరించకపోవడంతో కనీసం పిల్లలనైనా తనతో పంపమంటుంది. కానీ విశ్వనాథం పంపనని కచ్చితంగా చెప్తాడు. తీవ్రమనస్తాపానికి గురైన మేరీ ఆత్మహత్య చేసుకొంటుంది. భార్యను సరిగా అర్థం చేసుకోలేకపోయానన్న పశ్చాత్తాపంతో కొన్ని రోజులకే విశ్వనాథం కూడా మరణిస్తాడు. అనాధలుగా మిగిలిన వారి ముగ్గురు పిల్లలను మేరీ స్నేహితురాలైన రోసీ తనతో తీసుకెళ్తుంది. ఆ ముగ్గురిని ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యంగా భావిస్తుందామె.

ఈ నవల్లో కీలకపాత్ర విశ్వనాథం. మేరీని వివాహం చేసుకోవడంలోనూ ఆమెను నిర్లక్ష్యం చేసి కుటుంబనాశనానికి కారణం కావడంలోనూ అతని తొందరపాటే హేతువయ్యింది. కాబట్టి ప్రతివారూ ప్రణాళికా బద్ధంగా ప్రగతిపథంలో పయనించాలని, చైతన్యంతో ముందుకు సాగాలనీ మాలతీ గారు ఈ నవలలో సూచించారు.

**4. క్షణికం**

క్షణికావేశం ఎన్ని అనర్థాలకు దారితీస్తుందో చెప్పే నవలన ఇది. తల్లిదండ్రులు లేని రాజ్యలక్ష్మికి ఆరు నెలల క్రితం బి.ఏ చదువుతున్న రమణారావుతో పెళ్ళవుతుంది. అత్తమామలు, విధవయైన ఆడపడుచు సుబ్బులు అందరూ కలిసి ఉంటారు.

సుబ్బులుకి పెళ్ళయిన వీర్రాజుతో అక్రమ సంబంధముంటుంది. అర్ధరాత్రి ఎవరికీ తెలీకుండా రహస్యంగా కలుసుకుంటుంటారు. ఒకరోజు రాత్రి వీర్రాజు గోడ దూకడం చూసిన రమణారావు చీకటిలో అతనిని గుర్తించక దొంగ వచ్చాడని అరుస్తాడు. అందరూ దొంగని వెతుకుతుంటే రాజ్యలక్ష్మి భయంతో గదిలోకి పారిపోతుంది. అక్కడ దాక్కున్న వీర్రాజు తలుపులు మూసి తను అక్కడున్నట్లు చెప్పొద్దంటాడు. వాళ్ళిద్దరినీ ఒకే గదిలో చూసిన భర్త, అత్తమామలు వారి మధ్య సంబంధం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(7), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

అంటగడతారు. ఆమె తప్పు లేదని, తాను సుబ్బులు కోసమే వచ్చానని వీర్రాజు ఎంత చెప్తున్నా వినక రాజ్యలక్ష్మిని ఇంట్లోంచి వెళ్ళగొడతారు వారందరూ.

పుట్టింట్లో విడిచిపెడతానన్న వీర్రాజుతో తనకెవరూ లేరని ఏదైనా సేవాసదనంలో చేర్చమంటుంది రాజ్యలక్ష్మి. ఆమెను విజయవాడకు తీసుకెళ్ళిన వీర్రాజు స్నేహితుడి ద్వారా మద్రాసులోని సేవాసదనం చిరునామా తెలుసుకొంటాడు. ఆమెను మద్రాసుకి తీసుకెళ్తాడు. ఆ సేవాసదనం సెక్రటరీ ఊర్లో లేకపోవడం వల్ల వాళ్ళను మూడురోజుల తర్వాత రమ్మంటారు సేవాసదనంలో పనిచేస్తున్నవారు.

రాజ్యలక్ష్మిని హోటల్లో ఉంచి ఆమెకు కావలసినవన్నీ కొనిస్తాడు వీర్రాజు. ఆమెకిష్టంలేకున్నా బలవంతంగా మ్యూజియంకి, అక్కడి నుంచి సినిమాకి తీసుకెళ్తాడతను. తిరిగి రూముకి వచ్చాక సినిమాలోని కథానాయిక కష్టాలను తన పరిస్థితితో పోల్చుకొని రాజ్యలక్ష్మి ఏడుస్తుంటుంది. ఓదార్చబోయిన వీర్రాజుని విదిలించి కొడుతుందామె. దాంతో కోపగించిన అతను ఆమెను బలాత్కరిస్తాడు. తర్వాత పశ్చాత్తాపంతో క్షమించమని వేడుకొంటాడు. తప్పు చేశానన్న బాధతో అతనికి ఒళ్ళు తెలియని జ్వరం వస్తుంది. డాక్టర్ సలహాపై వీర్రాజు తరపు వారికి కబురు పంపుతుంది రాజ్యలక్ష్మి.

వీర్రాజు భార్య, తండ్రి వస్తారు. అతని భార్య రమాయమ్మ రాజ్యలక్ష్మిని నిందిస్తుంది. స్పృహలోకొచ్చిన వీర్రాజు తన తండ్రిని పిలిచి రాజ్యలక్ష్మిని సేవాసదనంలో చేర్చమని స్పృహ కోల్పోతాడు. అతనికి ప్రాణాప్రాయం లేదని గ్రహించిన రాజ్యలక్ష్మి అతనికి భారం కాకూడదని అదే హాస్పిటల్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకొంటుంది. స్పృహలోకి వచ్చిన వీర్రాజు ఆమెను సదనంలో చేర్చానని తండ్రి చెప్పిన అబద్ధం విని సంతృప్తి పడతాడు.

వీర్రాజు క్షణికావేశమే అన్ని అనర్థాలకూ కారణమైంది. ఎవరికైనా క్షణికావేశం పనికిరాదని అభిప్రాయం.

**5. జయ-లక్ష్మి & కృష్ణవేణి**

మన చుట్టూ రకరకాల సమస్యలతో సతమతమౌతున్న తోటి మనుషుల పట్ల నిర్లిప్తంగా ఉంటూ సాధారణ జీవితం గడిపేవారు కొందరయితే, ఆ సమస్యలకు స్పందించి తన శక్తి మేరకు వారికి సహాయం చేయాలనే ఆశయాలతో కొందరు జీవిస్తుంటారు. ఇలాంటి వారికి పెళ్ళి, పిల్లలు మొదలైన సంసార జీవితం కంటే ఆర్తులకు సహాయపడటమే తృప్తికరంగా ఉంటుంది. నిర్దిష్టమైన ఆశయాలు కలిగి వుండి, తన చుట్టూ ఉన్న స్త్రీలకు తాను చేయగలిగిన సహాయం చేయాలనే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(7), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

లక్ష్యంతో జీవిస్తున్న 'కృష్ణవేణి' చుట్టూ అల్లబడిన నవల 'కృష్ణవేణి'. అలాగే 'జయలక్ష్మి' నవల కూడా. ఒకే కథాంశంతో వెలువడిన నవలలు 'జయలక్ష్మి & కృష్ణవేణి'. జయలక్ష్మి మొదటి భాగం, కృష్ణవేణి రెండవ భాగం.

చెన్నైలోని మైలాపూర్ ఉండే 'విజిలెన్స్ హోం' గురించి, ఆ హోంలో ఉండే, ఆ హోంకి తీసుకు రాబడే విభిన్న రకాల, వర్గాల, వయసుల మనస్తత్వాలు గల స్త్రీలను గురించి ఈ రెండు నవలల్లోనూ వర్ణించారు మాలతీచందూర్ గారు.

అనాథ పిల్లలు, తల్లిదండ్రులు తమ ఇష్టంగా ఇక్కడ వదిలేసిన బీదపిల్లలు, చదువు కోసం చేరే పిల్లలు – వీళ్ళందరికీ హోంలో ప్రత్యేకంగా హాస్టల్ ఉంది.

వ్యభిచార నేరం కింద అరెస్టయి వచ్చిన వారిని వేరేగా ఉంచుతారు. అన్‌మారీడ్ వింగ్, మదర్స్ వింగ్, వర్కింగ్ వింగ్, హాస్టల్ వింగ్ ఇలా ప్రతి విభాగంలోనూ ఎందరో స్త్రీలు ఈ హోంలో ఉంటారు.

విజిలెన్స్ హోం సూపరింటెండెంట్ 'కృష్ణవేణి'. హోంలో చేరిన ప్రతి స్త్రీ స్వతంత్రంగా, ఆర్థిక స్వేచ్ఛతో బతకాలన్నది ఆమె ఆకాంక్ష. అందుకే హోంలో ఉండే వారికి ఏదో ఒక పని కల్పించి వారిలో స్వతంత్ర భావాలను, ఆర్థిక స్వేచ్ఛను పెంపొందిస్తుంటుంది. ఆమె హోంలో పనిచేసే సమయంలో అక్కడ ఉన్న జయ, లక్ష్మి, ఆరోగ్యం, మంజుల వంటి అనేక మంది స్త్రీల బాధాతప్త జీవితం ఈ నవల ద్వారా వివరింపబడింది.

హోంలోని వారికి అవసరమైన తిండి, బట్ట కోసం గవర్నమెంటు డబ్బు కేటాయిస్తుంది. హోంకి కావాల్సిన గోధుమరవ్వ బస్తాలు, పాలపొడి ప్యాకెట్లు, ఓట్సు, పిండి బస్తాలు, మల్టీ విటమిన్ మాత్రలు, ఈస్టు మాత్రలు మొదలైనవి 'కేర్' అనే సంస్థ నుంచి ఉచితంగా వస్తాయి. హోంలో ఉండే వర్కింగ్ ఉమెన్, సాఫూ తప్ప మిగతా వారికి గవర్నమెంట్ సంవత్సరానికోసారి నీలం, పసుపు రంగులో ఉండే బట్టలు మంజూరు చేస్తుంది.

ఉదయం కాఫీ, టిఫిన్లు; మధ్యాహ్నం పెద్ద గరిట సాంబారన్నం, మరో పెద్దగరిట మజ్జిగన్నం, రాత్రిళ్ళు కూర, చారు, మజ్జిగ పెడతారు. పండుగలప్పుడు, ప్రత్యేకంగా పాయసం, వడ చేస్తారు.

టైలరింగ్, ఎంబ్రాయిడరీ, చేనేత బట్టలు, రకరకాల బొమ్మలు, బ్యాడ్జీలు, బర్నర్లు, నీలిమందు ప్యాకట్ల తయారీ ఇలా ఎన్నో సెక్షన్లు విడివిడిగా ఉంటాయి. ఎవరికి ఏ పని నచ్చితే ఆపని చేయవచ్చు. తయారైన వస్తువులు అమ్మగా వచ్చిన డబ్బులో సగం హోంకి, మిగతా సగం వస్తువు తయారీదారుకి చెందుతుంది. వర్కింగ్ ఉమెన్ జీతం విషయంలో కూడా ఇదే పద్ధతి వర్తిస్తుంది.



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(7), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

హోం ఇలా తీసుకున్న సొమ్మును తిరిగి హోంలోని పిల్లలకే ఖర్చుపెడుతుంది.

చిన్నపిల్లలుగా వచ్చిన వాళ్ళకు, కష్టాల్లో ఉండి ఇల్లొదిలి పారిపోయి వచ్చిన వాళ్ళకు మేజర్ కాగానే స్వేచ్ఛ లభిస్తుంది. వాళ్ళు ఇష్ట పూర్వకంగా హోంలోనే ఉంటే వాళ్ళ పెళ్ళి ఖర్చు కింద గవర్నమెంట్ కొంత డబ్బిస్తుంది. అలాకాక బయటకెళ్ళి స్వేచ్ఛగా బతికే హక్కు కూడా వారికి ఉంటుంది.

హోంలో కృష్ణవేణి తర్వాత అసిస్టెంట్ సూపరింటెండెంట్ సరస్వతి. నా అనే వారు ఎవరూ లేకపోవడంతో సరస్వతి శాశ్వతంగా హోంలోనే ఉంటుంది. ప్రతినెలా స్టోర్ స్టేట్‌మెంటు, ఎకౌంట్సు తయారు చేయడం ఆమె పని.

సోషల్ వర్కరైన అంబుజం ఏ నెలలో ఎంతమంది పట్టుబడ్డారో, ఎంతమంది బెయిల్ మీద వెళ్ళారో, ఎంతమంది హోంలో ఉండిపోయారో వాళ్ళ పేర్లు, వయసు, ఆరోగ్యం, వాళ్ళ మీద పెట్టబడిన కేసు వివరాలు, వివాహితులా? కారా? – ఇలా తేదీల ప్రకారం ప్రతికేసు రాస్తుంటుంది. అటు సత్యవతి రిపోర్టు, ఇటు అంబుజం రిపోర్టులపై సంతకాలు చేసి వాటిని ప్రతినెలా డైరెక్టరుకు పంపిస్తుంటుంది కృష్ణవేణి.

ఆరోగ్యం సరిగాలేని వారికి తగిన వైద్య సదుపాయం కల్పిస్తుంది హోం. బయటి వాళ్ళు హెల్పరూ, హౌస్ కీపరు పనులకు ఈ హోంలోని పిల్లల్ని తీసుకెళ్ళచ్చు. చిన్నపిల్లల్ని సైతం దత్తతకు ఇచ్చే అధికారం హోంకి ఉంది.

జయ–లక్ష్మి, కృష్ణవేణి నవలలు రెంటిలోనూ విజిలెన్సు హోం, ఆ హోంకి తీసుకురాబడిన వారు, వారిని సంస్కరించాలని ప్రయత్నించే కృష్ణవేణి, సంస్కరింపబడిన వాళ్ళ కథలు, ఈ ప్రయత్నంలో కృష్ణవేణికి సహాయం చేసే సత్యవతి, అంబుజం చైతన్యం కలిగిన మహిళలుగా మనకు ఈ నవలలో కనిపిస్తారు. తెలిసి తెలిసి నరక కూపం లాంటి వ్యభిచార రొంపిలోకి దిగే యువతులు ఎందరో ఈ నవలల్లో మన కళ్ళ ముందు ప్రత్యక్షమవుతారు. మాలతీచందూర్ గారు రాసిన ఈ రెండు నవలలు మానవ మనస్తత్వాలకు అద్దంపడుతాయని చెప్పొచ్చు.

**6. వైశాఖి**

వైద్య విద్యనభ్యసిస్తున్న నిరుపమను ఒక రోజు కొందరు బలవంతంగా తీసుకెళ్ళి గాయపడిన వ్యక్తికి వైద్యం చెయ్యమంటారు. గాయపడిన వ్యక్తి పేరు రెడ్డి. వారు ఉగ్రవాదులని తెలుసుకొన్న నిరుపమ వారి ఆశయాలకు ఆకర్షితురాలవుతుంది. రెడ్డిని ప్రేమిస్తుంది. అయితే వారు ఓ మనిషిని

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(7), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపినప్పుడు వాటికి దూరమవ్వాలనుకొంటుంది. పోలీసులు తనని అనుమానిస్తున్నారని గ్రహించి ప్రేమించిన రెడ్డితో మద్రాసు పారిపోతుంది.

సరైన ఉద్యోగం లేక రెడ్డి పేకాట ఆడుతూ సంపాదిస్తుంటాడు. ఆడవద్దని ఎంత చెప్పినా అతను పట్టించుకోడు. చేసేదేమీలేక నిరుపమ నర్సు ఉద్యోగంలో చేరుతుంది. అక్కడ రోగిగా ఉన్న రామచంద్రన్ ఆమెను ఇష్టపడతాడు. అతని మంచితనం చూసి స్నేహితులుగా ఉందామంటుందామె. రామచంద్రన్ అనాథ అనీ, స్వయంకృషితో కస్టమ్స్ ఆఫీసరయ్యాడని తెలుసుకొంటుంది. అతను ఎంత అడిగినా తన వివరాలను గోప్యంగా ఉంచుతుంది. ఎవరికోసమైతే తన చదువుని కాదనుకొని వచ్చిందో ఆ రెడ్డి మళ్ళీ తప్పుడు మార్గంలో పయనిస్తున్నాడని నిరుపమ గ్రహిస్తుంది. రెడ్డి రోజూ కాకుండా ఏవారానికో, పదిరోజులకో ఇంటికి రావడం చూసి అతని గురించి ఆలోచించడం మానుకుంటుందామె.

కొద్దిరోజులకే రెడ్డి స్మగ్లింగ్ చేస్తూ రామచంద్రన్‌కి పట్టుబడ్డాడని నిరుపమకి తెలుస్తుంది. రెడ్డిని విడిచిపెట్టమనీ, తాను పోలీసుల ఎదుట లొంగిపోయి జరిగింది చెప్తానంటుంది. రామచంద్రన్ రెడ్డిని వదిలేస్తాడు.

రెడ్డి తనకు డబ్బు, సరదాలు కావాలని తన చీఫ్ తనని విదేశాలకు పంపిస్తున్నాడని చెప్పి ఆమెను వదిలి వెళ్ళిపోతాడు.రామచంద్రన్ నిరుపమకు ఓ ఉత్తరం రాస్తాడు. అందులో ఆమెను విశాఖపట్నం వెళ్ళి లొంగిపోయి చదువు పూర్తి చెయ్యమని, ఆమె చదువుకోవడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నానని, చదువు పూర్తయ్యాక కలుస్తానని రాస్తాడు. నిరుపమ తన చదువును కొనసాగించడానికి విశాఖపట్నం బయలుదేరుతుంది.

ఆదర్శాలు గొప్పవి కావచ్చు కానీ వాటికి తగిన అనుకూల పరిస్థితులు లేనప్పుడు అవి నీరు గారిపోవడమే కాదు బతుకే దుర్భరమవుతుంది. అయినా ఎవరో ఒకరి తోడ్పాటు ఉంటే అన్నీ సర్దుకుంటాయి. ఆ సందేశం ఈ నవలలో ఉంది.

**7. శతాబ్ది సూరీడు**

నాలుగు తరాల నారీ జీవితాల్ని కలిపే అదృశ్యబంధమే ఈ నవల. సనాతన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన సూరీడుకి ఎనిమిదవ ఏటనే వైధవ్యం ప్రాప్తిస్తుంది. అప్పటి నుండి ఆమెను బానిసలా చూస్తారు ఆమె కుటుంబ సభ్యులు. సూరీడు చిన్నక్క కూతురు 'కాముడు' కాన్పులో ఆడపిల్లను కని చనిపోతుంది. అనాథ అయిన ఆ పసిదాన్ని పెంచుకుంటుంది సూరీడు. ఆ

పనిదానికి 'కమల' అని పేరు పెట్టి అన్నీ సమకూరుస్తుంది. తొమ్మిదవ తరగతి చదువుతున్న కమలను బలవంతంగా చదువు మాన్పించి, తన కొడుకు సత్యంతో పెళ్ళి జరిపిస్తుంది సూరీడు చిన్నక్క. ఆమె కమలకు అమ్మమ్మ కాబట్టి సూరీడు నోరు మెదపదు.

సత్యం మొరటు మనిషి. కమలను శారీరకంగా హింస పెడతాడు. ఆమె ఇష్టాయిష్టాలు గ్రహించడు. ఫలితంగా కమల పద్మావతికి జన్మనిస్తుంది. సత్యానికి మరో స్త్రీతో సంబంధముందని తెలిసి తెగించి తన గడప తొక్కవద్దని హెచ్చరిస్తుంది కమల. పెళ్ళికోసం మధ్యలోనే ఆపేసిన చదువును కొనసాగిస్తుంది. ట్రైనింగ్ పూర్తి చేసి తను చదువుకున్న స్కూలులోనే టీచర్ ఉద్యోగం సంపాదిస్తుంది. తన తల్లికి, అమ్మమ్మకు కూడా ఆధారంగా నిలుస్తుంది.

కమల శిక్షణలో పెరిగిన పద్మావతి చక్కగా చదువుకొని బి.ఏ పూర్తి చేస్తుంది. ఆ సమయంలోనే అమ్మమ్మ కోరికపై కమల సత్యానికి ఇంట్లో ఆశ్రయమిస్తుంది కానీ భర్త స్థానాన్ని ఇవ్వలేకపోతుంది. పద్మావతి ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చేసి లెక్చరర్‌గా చేరుతుంది. పెద్దలు మెచ్చిన, తన మనసుకి నచ్చిన రామశేషుని అందరి అంగీకారంతో పెళ్ళిచేసుకుంటుందామె.

అనుకోని పరిస్థితుల్లో తన కళ్ళముందే వరుసగా తన అన్నలు, అక్కలు, అల్లుడు, కూతురు చనిపోవడంతో ఒంటరిగా మిగిలిన సూరీడుని తనతో విశాఖపట్నం తీసుకొస్తుంది పద్మావతి. ఆరోగ్యం సరిగాలేక డాక్టర్ సలహాపై ఇష్టం లేకపోయినా సూరీడును అనాధాశ్రమంలో వదిలి విశ్రాంతి తీసుకోవడానికి భర్తతోపాటు వేరే ఊరికి వెళ్తుందామె. తిరిగి వాళ్ళు వచ్చేసరికి సూరీడు చనిపోతుంది.

సూరీడు పేర ఉన్న ఇంటిని అమ్మగా వచ్చిన డబ్బుల్ని తన పిల్లలు సౌజన్య, సుధీర్‌లిద్దరి పేర ఫిక్సుడులో వేస్తుంది పద్మావతి. ఆ డబ్బుతో పెద్దవాడైన సుధీర్ విదేశాలకి వెళ్తాడు. సౌజన్య కూడా పైచదువుల కోసం విదేశాలకు పయనమై వెళ్తుంది.

ఈ నవల చదువుతుంటే ఒక స్త్రీ సంపూర్ణ వ్యధాభరిత జీవితాన్ని దగ్గరుండి పరిశీలించిన అనుభూతి కల్గుతుంది. ఒకప్పుడు ఇలాంటి ఎన్ని చరిత్రల్ని కాలం తన గర్భంలో కలిపేసుకుందో, ఎంతమంది స్త్రీలు ఏ సుఖానికీ, సంతోషానికీ, ఆదరణకూ, ప్రేమకూ నోచుకోకపోగా, అభాగ్యవతులుగా రోజంతా ఎవరికంటా పడకుండా ఎంత దయనీయంగా బతికారో, ఒంట్లో సత్తువనంతా ఎంతమందికి ధారపోశారో, తమదైన కుటుంబమూ పిల్లలూ లేక మోళ్ళులా జీవితాల్ని ముగించారో అనే ఆలోచనలతో కళ్ళు మసకబారిపోతాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(7), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఆ శతాబ్దపు ఆరంభంలో మొదలైన సూరీడు జీవితం ఆ శతాబ్దపు ఆఖరి దశకంలో ఓ నవ యువతి విజ్ఞాన తృష్ణకు పునాది కాగలిగింది. అందుకే ఆమె ‘శతాబ్దిసూరీడు’ అయ్యింది.

**8. శిశిర వసంతం**

డాక్టర్ ‘అనంత్’ శరీరంలో క్యాన్సర్ ఉందో లేదో పరీక్షించే మమోగ్రఫీ రీడింగ్స్ తీయడంలో నిపుణుడు. అనంత్ పిన్ని క్యాన్సర్ వల్ల మరణిస్తుంది. బాబాయ్ కోరికపై అనంత్ డాక్టర్ చదువుతాడు.

హాస్పిటల్‌కి వెళ్తూ రోజూ బస్టాప్‌లో కనిపించే అమ్మాయిని మూగగా ఆరాధిస్తాడు అనంత్. ఆమె వివరాలేవీ అతనికి తెలియవు. అనుకోకుండా ఆ అమ్మాయిని తన హాస్పిటల్లో చూస్తాడు. ఆమె పేరు సంధ్య. ఆమెకు బ్రెస్టు క్యాన్సర్ అని తెలిసి బాధపడతాడు. ఉద్యోగానికి రాజీనామా చేసి ఆ అమ్మాయికి సేవ చెయ్యాలనుకుంటాడు ‘అనంత్’. ఆ హాస్పిటల్ డైరెక్టర్ నీరజ అనంత్‌ని బుజ్జగించి సంధ్య కేసు అతనికి అప్పగిస్తుంది.

రిటైర్డ్ హెడ్ మాస్టర్ సూర్యారావుకి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు. కొడకులిద్దరూ విదేశాలకి వెళ్ళిపోతారు. కూతురు సంధ్య ఆ ముసలి తల్లిదండ్రులకి ఆలంబన. చక్కగా చదువుకొనే వయసులో ఆమెకు బ్రెస్ట్ క్యాన్సర్ వస్తుంది. తను చనిపోతానేమోనని నిరాశపడుతుంది సంధ్య. డాక్టర్ ‘అనంత్’ పరిచయంతో ఆమె సంతోష జీవితాన్ని గడుపుతుంటుంది. తన తల్లిని హాస్పిటల్లో చేర్చడానికి వచ్చిన సుమిత్రతో సంధ్యకు పరచయమేర్పడుతుంది. ఇద్దరూ స్నేహంగా ఉంటారు.

సంధ్యకి ట్రీట్‌మెంట్ స్టార్ట్ చేస్తాడు డాక్టర్ ‘అనంత్’. రేడియేషన్, కీమోథెరపి చేసినా క్యాన్సర్ తగ్గకపోవడంతో ఆ భాగాన్ని తొలగిస్తారు. డైరెక్టర్ అంగీకారంతో తన తల్లిదండ్రులను ఒప్పించి ‘అనంత్’ సంధ్యను పెళ్ళి చేసుకుంటాడు. సంధ్య ఇద్దరు పిల్లలకు జన్మనిస్తుంది.

ఆకురాలే ‘శిశిరంలా’ ఉన్న సంధ్య జీవితం ‘అనంత్’ వల్ల చిగురించి మొగ్గ తొడిగి ‘వసంతంలా’ వికసించింది. అదే ‘శిశిర వసంతం’. ఎన్ని అనర్థాలు వచ్చినా తగిన ఆసరా ఉంటే తట్టుకొని పురోగమించవచ్చని సంధ్య జీవితం తెలియజేస్తుంది. మనసుంటే మార్గం లేకపోదని ‘అనంత్’ ప్రవర్తన అవగతం చేస్తుంది.

**9. రాగం-అనురాగం**

బంగారమ్మ, చంద్రయ్య దంపతులకు ఒక్కగానొక్క కొడుకు రాముడు. తన తమ్ముడు, మరదలు చనిపోగా వారి కూతురు మహేశ్వరిని చేరదీస్తుంది బంగారమ్మ. భర్త చనిపోయాక మద్రాసు చేరి పాచిపని చేస్తూ పిల్లలిద్దరినీ పోషిస్తుంటుంది బంగారమ్మ.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(7), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

రాముడికి చదువు అబ్బదు. స్వతహాగా తెలివైన మరదలు మహేశ్వరిని కలెక్టర్‌ను చేయాలనుకుంటాడు రాముడు. చిన్నాచితకా పనులు చేస్తూ ఆమెను కాన్వెంట్‌లో చేరుస్తాడు. స్కాలర్‌షిప్పుతో చదువుతూ అన్ని క్లాసుల్లో ఫస్ట్ వస్తుంది మహేశ్వరి. బి.కాం. చదువుతుండగా సావిత్రి అనే అమ్మాయి స్నేహితురాలవుతుంది. తర్వాత ఎం.కాం. చదువుతూ స్టేట్ బ్యాంక్‌లో ఆఫీసర్ పోస్టుకి పరీక్ష రాస్తుంది. ఇంటర్వ్యూలో నెగ్గి ఉద్యోగంలో చేరుతుంది. తనను కలెక్టర్‌గా చూడాలనుకున్న బావ రాముడితో బ్యాంకులో ఆఫీసరు పదవి కూడా మంచి ఉద్యోగమేనని సర్ది చెప్తుంది.

వయసుతో పాటే రాముడు, మహేశ్వరిల మధ్య దూరం పెరుగుతుంటుంది. ఒకరోజు బ్యాంకులో తనతో పాటే పనిచేసే బాలకృష్ణ ద్వారా మోహనరావు పరిచయమవుతాడు మహేశ్వరికి. అతను మహేశ్వరి పుట్టు పూర్వోత్తరాలని ఆరాతీసి ఆమె తన మేనత్త కూతురే అని తెలుసుకుంటాడు. ఆ విషయం మహేశ్వరికి చెప్పినప్పుడు ఆమె తన తల్లి తరపు బంధువుల్ని కలుసుకోవాలని తాపత్రయపడుతుంది. బావకి, మేనత్తకి చెప్పి మోహనరావు వాళ్ళింటికి వెళుతుంది. అక్కడ తన తల్లి అన్నల్నీ, అక్కల్నీ చూస్తుంది. వారంతా కేవలం తన ఉద్యోగం, హోదా చూసి తనని ఆహ్వానించారనీ, పైగా బావ వరుస అయ్యే మోహనరావు తనని పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నాడని వారి మాటల ద్వారా గ్రహిస్తుంది. అక్కడ రెండు రోజులుండి తిరిగి బయలుదేరేటప్పుడు తాను రాముడిని వివాహం చేసుకోబోతున్నట్లు, ముహూర్తం పెట్టాక కబురు పంపిస్తానని అందరూ తప్పక రావాలని చెప్పి వచ్చేస్తుంది.

రాముడు మహేశ్వరిని తాను కోరుకోవడం భావ్యం కాదనుకుంటాడు. అందుకే ఆమె నుంచి దూరంగా వెళ్ళిపోవాలనుకుని విదేశాలకు పయనమవుతాడు. వీసా కోసం ష్యూరిటీ సంతకం పెట్టమని మహేశ్వరిని అడుగుతాడు. ఆమె పెట్టకుండా అతనితో తన అభిప్రాయాన్ని, ప్రేమను చెప్పి అతన్నే పెళ్ళిచేసుకుంటుంది మహేశ్వరి.

నిస్వార్థంతో కూడిన బాధ్యత రాముడిదైతే, కృతజ్ఞతతో నిండిన ప్రేమ హృదయం మహేశ్వరిది. వారిద్దరి మధ్య ఏర్పడిన 'రాగబంధం' అనురాగ పూరితమైంది.

## 10. సద్యోగం

బి.ఎల్ చదివిన 'సుమిత్ర' 'వెంకట్రామన్' అనే లాయర్ వద్ద జూనియర్‌గా చేరుతుంది. సాధారణంగా ఆడవాళ్ళను జూనియర్లుగా చేర్చుకోవడానికి ఇష్టపడని వెంకట్రామన్ సుమిత్రను కాదనలేకపోతాడు. కారణం ఆమె అన్న రాఘవరావు ఇతనికి బాగా తెలుసు కాబట్టి ఆమెను చేర్చుకుంటాడు. వెంకట్రామన్ మాటలు పరుషంగా ఉంటాయి. మొదట సుమిత్ర బాధపడుతుంది. కానీ తానేంటో నిరూపించాలి అనుకుంటుంది. అతను పైకి కనిపించినంత కఠినం కాదు అని నెమ్మదిగా గ్రహిస్తుంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(7), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


Cover Page

వెంకట్రామన్ నెమ్మదిగా చిన్నకేసులు, లాయర్ నోటీసులు వంటివి ఆమెకు అప్పగిస్తుంటాడు. అలానే ఒకసారి పనిమీద ఊరికెళ్తూ ఓ కేసు విషయం సుమిత్రకు అప్పగిస్తాడతను. జైలులోని ముద్దాయిని కలవడానికి వెళ్ళిన సుమిత్ర ఆ వ్యక్తిని ఇంటర్వ్యూ చెయ్యకుండానే తిరిగి వచ్చేస్తుంది. ఊరు నుంచి వచ్చిన వెంకట్రామన్ ఆమెను కోప్పడుతాడు. తన కథను, ఆ వ్యక్తికి తనకు గతంలో ఉన్న సంబంధాన్ని వెంకట్రామన్‌కు వివరిస్తుంది సుమిత్ర.

స్కూలు ఫైనల్ పాసైన తర్వాత సుమిత్ర ఎదురింట్లో ఉండే అతన్ని ఇష్టపడి అతనితో బొంబాయి వెళ్ళిపోతుంది. అక్కడికి వెళ్ళాక అతను దొంగతనాలు చేస్తూ, అమ్మాయిల్ని అమ్ముతూ డబ్బు సంపాదిస్తుంటాడని గమనిస్తుంది. తనని కూడా అమ్మడానికి ప్రయత్నిస్తే అతికష్టం మీద పారిపోయి తల్లిదండ్రుల వద్దకు వచ్చేస్తుంది. వారు ఆమెను చేరదీస్తారు. అతను వచ్చి గొడవ చెయ్యడంతో కుటుంబమంతా మద్రాసు చేరుకుంటుంది. అక్కడే సుమిత్ర 'లా' చదువుతుంది. ఈ విషయాలన్నీ వెంకట్రామన్‌కు వివరించి చెబుతుంది సుమిత్ర.

ఆమె గతాన్ని విన్న వెంకట్రామన్ 'ఆ కేసు నువ్వే చేయాలి' అంటాడు. సుమిత్ర కేసు గెలిచి ముద్దాయికి పదిహేను రోజులు జైలుశిక్ష మాత్రమే పడేలా చేస్తుంది. సుమిత్ర సామర్థ్యాన్ని కళ్ళారా చూసిన వెంకట్రామన్ ఆమెను ప్రొఫెషనల్ పార్ట్నర్‌గా స్వీకరిస్తాడు.

ఈ నవలలో సుమిత్ర తల్లిదండ్రులు చైతన్యవంతులుగా మనకు కనిపిస్తారు. ఇందులోని ప్రతిసంఘటన జూనియర్ న్యాయవాదులు తెలుసుకోవలసిందిగా, న్యాయవాద వృత్తిలో ఉండవలసిన విలువలు, విధానాలు తెలిసేవిగా ఉన్నాయి.

తనకు అపకారం చేసిన వాడికే ఉపకారం చేయవలసి రావడం సుమిత్ర దురదృష్టమే కావచ్చు. అయితే తన సీనియర్ లాయర్‌ను మెప్పించడానికి అది ఉపయోగపడడం గమనార్హం. సీనియర్ లాయర్ వెంకట్రామన్ ఆ కేసును ఆమెకు అప్పగించడం గర్హనీయంగానే కనిపిస్తుంది.

మాలతీ చందూర్ గారు అనేకాంశాలు తీసుకొని నవలలు రాశారు. మానవ జీవితంలోని విభిన్న కోణాలను ఆవిష్కరించారు. ధర్మం పట్ల మొగ్గు చూపారు. ప్రతివారూ ధార్మికంగా, నైతికంగా జీవిస్తే సమాజం సుఖశాంతులతో కళకళలాడుతుందని తమ నవలల ద్వారా స్పష్టం చేశారు.

సాహిత్యాభిమానులందరూ మాలతీ చందూర్ గారి రచనలను చదివి, ముఖ్యంగా యువత చైతన్యవంతులవ్వాలని, ఎంతో విలువైన మనిషి జీవితాన్ని ప్రగతిపథంలో పయనింపజేసి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి.

**ఆధారగ్రంథాలు:**

**మాలతీ చందూర్ నవలలు**

**1. చంపకం-చెదపురుగులు, 2. లావణ్య, 3. ఏది గమ్యం? – ఏది మార్గం?**
**4. క్షణికం, 5. జయ-లక్ష్మి & కృష్ణవేణి, 6. వైశాఖి, 7. శతాబ్ది సూరీడు**
**8. శిశిర వసంతం, 9. రాగం-అనురాగం, 10. సద్యోగం**